
# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

సోమవారం 1 డిసెంబర్ 2025 పేజీలు 8

GOVERNMENT OF TELANGANA
(REVENUE DEPARTMENT)

Office of the Tahsil,
Gandimaisamma-Dundigal Mandal.

Dated:07.05.2024.

No.B/528/2024

NOTICE UNDER SECTION 7 OF
A.P. LAND ENCROACHMENT ACT III OF 1905

To
Kum. Gaddam Sahiti Reddy D/o. G.Surender Reddy

Whereas you are reported to be un-authorized occupation of the land specified in the scheduled below, which is the property of Government. You are hereby given notice that if you desire so you may, before 2 days show cause either in person or in writing before me/the Collector why you should not addition to the full assessment on the land under section (3) (1) of the Act to the rate prescribed by or under section 3 (ii) of the act to charged a penalty for such occupation under section 5 of Act III of 1905 or and be subjected to eviction from the land and things deposited there on under section 6 of the said Act.

| Name of Village | Sy. No. and Sub-Division | Description of land | Total extent Ac-gts., | Encroached extent Ac-gts., | Nature of Occupation |
|---|---|---|---|---|---|
| Bahadurpally | 227 | Poramboke | 353-35 | 400 sq.yds (approx) | (01) Shed |

In view of the above the Girdawar of this office are directed to service and to return the served copy.

07/5/24
Tahsildar,
Gandimaisamma-Dundigal Mandal.

9951944277

దుండిగల్ తహశీల్దార్ సురేందర్ రెడ్డికి ఇచ్చిన నోటీసు ఇదే..

- బహుదూర్‌పల్లి 227 ప్రభుత్వ భూమి కబ్జాలకు అధికారుల పరోక్ష సహకారం..
- హైకోర్టు డైరెక్షన్‌తో మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఏడాదిపాటు కూలంకషంగా విచారణ.
- అడిషనల్ కలెక్టర్ డి.విజయేందర్‌రెడ్డి.. 30-10-2025న ప్రభుత్వ భూమిగా తీర్పు..
- ప్రభుత్వ భూమిలో..! ప్రభుత్వ నిధులతో..! రూ.60 లక్షలతో సీసీరోడ్డు నిర్మాణం..!
- పోరంబోకు భూమిగా పేర్కొంటూ సురేందర్ రెడ్డి షెడ్డుకి నాటి తహశీల్దార్ నోటీసులు..
- ఈ రెండింటిపై చర్యలు తీసుకోకపోవడానికి కారణం.? కులమే బలంగా నిలుస్తుందా..?
- నాటి జిల్లా కలెక్టర్ సహకారంతో..! 227లో "కమ్మ సంఘం" భవనానికి సీసీరోడ్డు..
- అదే 227లో సురేందర్ రెడ్డి అక్రమ షెడ్డుకు నోటీసులు ఇచ్చినా..! నేటికీ చర్యల్లేవు..
- 2024 మే 7న నోటీసులు ఇచ్చిన నాటి ఎమ్మార్వో ముడుపులు తీసుకున్నారా..?
- మరి ఇప్పుడేమైంది..! సామాజికవర్గం ప్రాతిపదికన సహకరిస్తున్నారా..?
- పలుకుబడికి ప్రాధాన్యత ఇస్తూ..! కబ్జాలకు అధికారులు ఇస్తున్న నిర్వచనం ఏంటి..?



సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలో నోటీసులిచ్చిన సురేందర్ రెడ్డి అక్రమ షెడ్డు.. ఫైల్‌ఫోటో..

# కులమే "కబ్జాలకు" బలమా..?

## సర్వే నెం.227లో సామాజిక వర్గాల వారీగా అధికారుల సహకారం..?

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, నవంబర్ 30:** సర్వే నెంబర్ 227లో సుమారు రూ.30-40 వేలకోట్లు విలువైన 353.35 ఎకరాలు..! ఈ మొత్తాన్ని సర్కారీ పోరంబోకు భూమిగా నిర్ధారించి, మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, 2025 అక్టోబర్ 30న తీర్పును వెలువరించిన విషయం తెలిసిందే.. గత 25 ఏళ్ళలో మూడు సార్లు (2001, 2009 అండ్ 2025) ప్రభుత్వ భూమిగానే నిర్ధారించారు.. అయినప్పటికీ, సంబంధిత అధికారులే, 22-ఎ చట్టాన్ని ఉల్లంఘించి, హైకోర్టును ధిక్కరించి అక్రమార్కులకు సహకరించడం గమనార్హం.. మరో సంచలన విషయం ఏమిటంటే మేడ్చల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఇప్పటికీ రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియ కొనసాగుతుంది.. ఇకపోతే 227 కబ్జా వ్యవహారం ఎలా ఉన్నా..! అందులో "రెండు కబ్జాల అంశం" ఇప్పుడు తీవ్ర విమర్శలకు తావిస్తోంది.. సురేందర్ రెడ్డి అక్రమ షెడ్డుకు నోటీసులు జారీ చేసిన తహశీల్దార్ రెండు సార్లు, ఒప్పందంలో భాగంగా ఓ జేసిబితో ఫోటోషూట్ (నామమాత్రపు) చర్యలు కూడా తీసుకున్నారు.. నోటీసులు ఇచ్చిని అదే ప్రభుత్వ స్థలంలో 2024 జూన్ నెల నుంచి రూ.60 లక్షలు వెచ్చించి "కమ్మ సంఘం" భవనానికి సీసీరోడ్డు నిర్మాణం చేపట్టడం అంటే..! ప్రభుత్వ నిధులతో అధికారులే, కబ్జాలను ప్రోత్సహించడమే..! ఈ రెండు అంశాలు, చట్టవ్యతిరేకంగానూ, తమ సామాజిక వర్గాలుగా భావించి అనుకూలంగా అధికారులు వ్యవహరించారని సర్వత్రా ఆరోపణలు వస్తున్నాయి..

## ఫిర్యాదు చేసినా పట్టించుకోని నాటి కలెక్టర్..

అక్రమ షెడ్డుకు నోటీసులు ఇచ్చిన తహశీల్దార్ మతీన్, అదే ప్రభుత్వ భూమిలో నిబంధనలకు విరుద్ధంగా "ఎస్‌డిఎఫ్" నిధుల పేరిట, సీసీరోడ్డు నిర్మాణానికి, రూ.60 లక్షలు ఒక కలెక్టర్ మంజూరు చేయగా..! ఆతర్వాత బాధ్యతలు చేపట్టిన నాటి మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు, సంబంధిత అక్రమ సీసీరోడ్డుకు బహిరంగంగానే సహకరించడం విశేషం.. ఇక్కడ ప్రధాన కారణం సర్వే నెం. 227 ప్రభుత్వ భూమిలోని "కమ్మ సేవా సంఘం" భవనానికి, సీసీరోడ్డు వేస్తునందునే, సామాజిక పరంగా కబ్జాదారులకు అక్రమంగా సీసీరోడ్డు వేయడానికి సహకరించారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.. ఈ విషయాన్ని "పెన్ పవర్" దినపత్రికలో వరుస కథనాలతో, అప్పటి కలెక్టర్ గౌతమ్ పోట్రు దృష్టికి తీసుకెళ్ళినా చర్యలు తీసుకోక పోగా..! సీసీరోడ్డు పూర్తి చేయడానికి సహకరించారు..

-2లో



227 ప్రభుత్వ నిధులతో, సీసీరోడ్డు నిర్మాణం..ఫైల్‌ఫోటో..



# నెక్లెస్ రోడ్‌లో 'సంవిధాన్ శక్తి' పేరిట రన్

**హైదరాబాద్ పెన్ పవర్:**నగరంలోని నెక్లెస్ రోడ్‌లో 'సంవిధాన్ శక్తి' పేరిట రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేష్ భీమపాక పాల్గొన్నారు. ఏక్ నయా దిశ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3K, 5K రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జస్టిస్ నగేశ్ భీమపాక మాట్లాడారు. "మీ పేరు ఒకసారి ఎఫ్ఐఆర్‌లో నమోదైతే మీ బంగారు భవిష్యత్ నాశనం అవుతుంది. భవిష్యత్ బంగారుమయం చేసుకోవాలంటే చెడు వ్యసనాలకు దూరం ఉండాలి. డ్రగ్స్ పెడ్లర్‌గా యువతను మార్చడమే లక్ష్యంగా కొన్ని ముఠాలు ఉంటాయి. యువత వాటి బారిన పడొద్దు.

-3లో

# హుస్నాబాద్‌ను ఉత్తర తెలంగాణ కోనసీమగా తీర్చిదిద్దుతాం

**హుస్నాబాద్ పెన్ పవర్:** హుస్నాబాద్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా, ఉత్తర తెలంగాణ కోనసీమగా తీర్చిదిద్దుతామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. డిసెంబర్ 3న హుస్నాబాద్‌లో జరిగే బహిరంగ సభకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరుకానున్న నేపథ్యంలో సభా స్థలిని పరిశీలించిన మంత్రి పొన్నం.. ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. హుస్నాబాద్‌లో

-3లో



# కులమే "కబ్జాలకు" బలమా..?



















ప్రారంభోత్సవంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే.పి.వివేకానంద.. ఫైల్‌ఫోటో..

**25 ఏళ్ళుగా హైకోర్టు పరిధిలోనూ, 22-ఎ నిషేధిత జాబితాలో ఉన్న 353.35 ఎకరాల ప్రభుత్వ భూమిపై, హైకోర్టు డైరెక్షన్‌తో విచారణ జరిపిన అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి.. చివరికి గత అక్టోబర్ 30 2025న, 227 మొత్తం ప్రభుత్వ భూమిగా నిర్ధారించి, తీర్పును కూడా వెల్లడించారు..**
**మరోవైపు ప్రభుత్వ భూమిలో 400 గజాల్లో నిర్మించిన అక్రమ షెడ్డుకు 2024 మే 7న గత తహశీల్దార్ మతీన్ సర్వే నెం. 227 మొత్తం 353.35 ఎకరాలు పోరంబోకు భూమిలోనే ఉందంటూ పేర్కొన్నారు..! ఎ.పి. ల్యాండ్ ఎన్‌క్రోచ్‌మెంట్ చట్టం, 1905%-% సెక్షన్ 7 ప్రకారం తహశీల్దార్ నోటీసులు జారీ చేశారు.. ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసమే ప్రభుత్వం నియమించిన రెవెన్యూ వ్యవస్థ, ఇంతగా దిగజారి పోయారు.. కబ్జాదారులకు  బహిరంగంగా సహకరించడంలో జిల్లా కలెక్టర్ కూడా ఉండటం బాధాకరం..**

- మొదటి పేజి తరువాయి
మేడ్చల్ జిల్లా దుండిగల్ గండిమైసమ్మ మండలం బహుదూర్‌పల్లి సర్వే నెం. 227 ప్రభుత్వ భూమిలో, రెవెన్యూ అధికారుల తీరు హాస్యాస్పదంగా ఉంది.. ఒకవైపు సర్కారీ పోరంబోకు భూమిలో గడ్డం సురేందర్ రెడ్డి అక్రమ షెడ్డు అంటూ దుండిగల్ గండిమైసమ్మ మండల తహశీల్దార్ "2024 మే 7న" నోటీసులు జారీ చేశారు..! మే 17 వరకు పదిరోజుల సమయం ఇస్తూ, నోటీసులు జారీ చేసిన తహశీల్దార్ ఏడాదిన్నర గడిచినా చర్యలు తీసుకోకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది.. ఈ షెడ్డు వ్యవహారంలో భారీగా ముడుపులు స్వీకరించినట్లు కూడా ఆరోపణలు వస్తున్నాయి.. అందుకే నోటీసులిచ్చిన దుండిగల్ రెవెన్యూ అధికారులు చర్యల జోలికి వెళ్లడంలేదని స్పష్టమవుతుంది.. ఈ ప్రభుత్వ భూమిలో అక్రమ షెడ్డు విషయమై జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా..! ఏడాదిన్నరగా పలుమార్లు సంబంధిత అధికారులను చర్యలకు ఆదేశించారు.. అయినప్పటికీ నేటికీ చర్యలేవు.. అయితే కొత్తగా బాధ్యతలు చేపట్టిన దుండిగల్ గండిమైసమ్మ మండల తహశీల్దార్ రాజేశ్వర్ రెడ్డితో, సురేందర్ రెడ్డి అక్రమ షెడ్డు విషయాన్ని వాట్సప్‌లో ప్రస్తావించగా ఆయన స్పందించారు.. అడిషనల్ కలెక్టర్ ఆదేశాలు ఉన్నాయని, చర్యలు తీసుకుంటామని 'పెన్ పవర్' ప్రతినిధికి మెస్సేజ్ ద్వారా తెలియజేశారు..



సీసీరోడ్డు నిర్మాణానికి దర్జాగా శిలాపలకం.. ఫైల్‌ఫోటో..

## నోటీసులు ఇచ్చిన చోటనే.. సీసీరోడ్డు నిర్మాణం..

227 ప్రభుత్వ భూమిలో "ఎస్‌డిఎఫ్" నిధుల కేటాయింపు విషయంలో, మేడ్చల్ జిల్లా పంచాయతీ రాజ్ అధికారులు కూడా, వారి వంతుగా అత్యుత్సాహం ప్రదర్శించారని స్పష్టంగా కనిపిస్తుంది.. ఎమ్మెల్యే పంపించిన అభివృద్ధి పనుల లిస్టులో, 227 ప్రభుత్వ భూమిని చూపించకుండా, గాయత్రి నగర్ పేరుతో సీసీరోడ్డు ప్రతిపాదనలను, కలెక్టర్ నుండి గుడ్డిగా ఆమోదింపజేశారు.. కబ్జాదారులకు ఇలాంటి తప్పుడు సీసీరోడ్లు వేయడంలో మేడ్చల్ జిల్లా పంచాయతీ రాజ్ అధికారులు ఆరితేరి ఉన్నారు.. డి.పోచంపల్లి సర్వే నెం.120/24 లోనూ, పంచాయతీ రాజ్ ఏఈ చేతివాటంతో కబ్జాదారులకు సీసీరోడ్డు వేసిన ఘనులు.. వీళ్ళకు తోడు, దుండిగల్ గండిమైసమ్మ మండలంలో మొన్నటి వరకు విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్ళిన, తహశీల్దార్ మతీన్, 227 ప్రభుత్వ భూమిలో, ప్రభుత్వ నధులతో సీసీరోడ్డు నిర్మాణం చేపడుతుంటే..! కనీస అవగాహన లేకుండా అక్రమ సీసీరోడ్డు నిర్మాణానికి తహశీల్దార్ మతీన్ కీలకంగా సహకరించారు..


















# ఆధ్యాత్మికం: మొక్కల మహిమ....
# చౌకుమాను చెట్టు, బదనిక తీగ రహస్యం ఇదే..!

**ప్రపంచంలో అనేక మతాలున్నాయి.. ప్రతి మతానికి .. కొన్ని ఆచారాలు.. సంప్రదాయాలు..ఉంటాయి. కొన్ని మొక్కలు ఆధ్యాత్మికతను సంతరించుకుంటాయని పెద్దలు చెబుతున్నారు. తులసి.. మారేడు ఇవి మనందరకు తెలిసినవే. కాని ఇవి కాకుండా చౌకుమాను చెట్టు..బదనిక తీగను ఆధ్యాత్మికంగాను.. సంప్రదాయంగానూ .. వైద్యపరంగాను.. వినియోగించేవారని పెద్దలు చెబుతున్నారు. ఇప్పుడు వాటి గురించి తెలుసుకుందాం. . .!**




**చౌకుమాను చెట్టు** : చౌకుమాను చెట్టును పునర్జన్నకు.. అమరత్వానికి ప్రతీకగా పూర్వీకులు పరిగణించేవాళ్లు ఎందుకంటే ఈ చెట్టు కొమ్మల నుంచి వచ్చే వేళ్ళు. మళ్లీ నేలలో పాతుకుని కొత్త మొదళ్లుగా తయారవడమే కారణం. అంతేకాదు చౌకుమానులోని పాత బెరడు నుంచి కొత్త కాండం పుట్టుకురావడం దీని విశిష్టత. అందుకే ఇది పునర్జన్మకు ప్రతీకగా నిలిచింది. క్రైస్తవుల విశ్వాసంలో చౌకుమాను చెట్టుకు ప్రత్యేక స్థానం ఉంది. శవపేటికల్లో చౌకుమాను గుర్తు పెట్టడం వాళ్ల సంప్రదాయంగా ఉండేది. ఎన్నో చర్చిల వద్ద చౌకుమాను చెట్లు ఉండేవి కూడా. ఈ చెట్లను క్రైస్తవ శకానికి ముందు డ్రూయిడ్లు పవిత్రంగా భావించేవాళ్లని పెద్దలు చెబుతున్నారు.

**బదనిక తీగ** : బదనిక తీగకు క్రిస్మస్ పండుగతో అనుబంధం ఉందని చాలా మంది భావిస్తుంటారు. కానీ, ప్రాచీన సెల్టిక్ డ్రూయిడ్స్ కాలంతో బదనికకు సంబంధం ఉన్నట్లు సమాచారం . సూర్యదేవుడైన టారానీస్ స్వభావానికి ఈ బదనిక ప్రతినిధిగా.. ఈ తీగ అల్లుకున్న చెట్టుని కూడా పవిత్రమైనదిగా భావించడమే ఇందుకు కారణం.

**అపోహలు**

డ్రూయిడ్ నాయకుడు ఒక చెట్టు మీదున్న బదరిక తీగను బంగారు కొడవలితో కత్తిరించే వాడు. తర్వాత ఈ మొక్క విశిష్టతను తెలుసుకుని కర్మకాండలకు ఔషధాల్లోనూ వినియోగించాడు. బదనికతో తయారు చేసిన కషాయంతో కొన్ని జబ్బులు నయమవుతాయని, ఎలాంటి విషానికైనా విరుగుడుగా పనిచేస్తుందని భావించేవాడు. అంతేకాకుండా మనుషులు, జంతువులోనూ పునరుత్పత్తికి దోహదపడుతుందని నమ్మేవాడు. అయితే, నిజానికి ఇవన్నీ అసత్యాలని.. బదనిక ఆకులు తీసుకోవడం వల్ల శరీరం విషపూరితమవుతుందని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు.

**తులసి మొక్క** : బృందావనానికి రక్షకురాలిగా వ్యవహరించటం ద్వారా కృష్ణుడికి, ఆయన భక్తులకు బృందాదేవి సేవ చేసిందని పురాణాలు చెబతున్నాయి. బృందావనం ప్రస్తుతం ఒక తీర్థ స్థలం బృందాదేవి మానవరూపం లో ఉన్న దేవత అయినప్పటికీ, ఆమె తులసి రూపంగా అవతరించాలని, ఆమె ఎక్కడ పెరిగినా అది బృందావనంలా మారుతుందని కృష్ణుడు ఆశీర్వదించినట్లు కొన్ని గ్రంథాలు చెబుతున్నాయి. ఆలయాల్లో, హిందువుల ఇళ్లలోనూ తులసి మొక్కను పూజించడం అనవాయితీగా వస్తుందని పురాణాలు చెబుతున్నాయి.

# వీకెండ్ - స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ నగర వ్యాప్తంగా వీకెంట్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్‌లు చేపట్టారు. హైదరాబాద్ , సైబారాబాద్ కమిషనరెట్ల పరిధిలో అధికం సంఖ్యలో కేసులు నమోదు అయ్యాయి. హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు రెండు రోజుల పాటు చెపట్టిన తనిఖీలలో 552 కేసులు నమోదు చేశారు. 438 టూ వీలర్ రైడర్స్ , 45 ఆటోలు, 69 కార్ల పై కేసులు నమోదు చేశారు. సైబారాబాద్ పరిధిలో 431 కేసులు నమోదయ్యాయి. 325 టూ వీలర్ రైడర్స్, 16 ఆటోలు, 86 కార్లు, 4 భారీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి. గత వారం చేపట్టిన తనిఖీలలో 320 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులో పరిష్కరించబడ్డాయి సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు. 264 మందికి జరిమానా, 35 మందికి జరిమానా తో పాటు సోషల్ సర్వీస్, 21 మందికి జరిమానాతో పాటు జైలు శిక్ష విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత %-%2023లోని సెక్షన్ 105 ప్రకారం కల్పబుల్ హొమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్ కింద కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# నెక్లెస్ రోడ్‌లో 'సంవిధాన్ శక్తి' పేరిట రన్

- మొదటి పేజి తరువాయి

మెడిటేషన్ చేస్తే అన్ని డ్రగ్స్‌ను మించిన కిక్ ఉంటుంది. చిన్నపిల్లలకు కూడా డ్రగ్స్ అలవాటు చేస్తున్న వారిని చూస్తే ఆందోళన కలుగుతోంది. పిల్లలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలి" అని అన్నారు.

## హుస్నాబాద్‌ను ఉత్తర తెలంగాణ కోనసీమగా తీర్చిదిద్దుతాం

- మొదటి పేజి తరువాయి

పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేస్తారని తెలిపారు. "సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా.. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాలకు బస్సులు ఇస్తాం. విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేయనున్నాం. హైదరాబాద్ నుంచి హుస్నాబాద్‌కు ఎక్స్‌ప్రెస్ బస్సులు ప్రారంభిస్తాం. హుస్నాబాద్‌లో రింగురోడ్డు, కబడ్డీ అకాడమీ, తాగునీటి సౌకర్యం, స్టేడియం అభివృద్ధి, డిగ్రీ కాలేజీ సమీపంలోని స్థలంలో పార్క్, మార్కెట్‌యార్డ్, కాటన్ మార్కెట్ అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా సీఎంను కోరనున్నాం. ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలి"అని మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు.

## ముఖ్యమంత్రి రేవంత్‌కు మంత్రి కోమటిరెడ్డి ధన్యవాదాలు.. విషయమిదే!



**హైదరాబాద్ పెన్ పవర్:**డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన 'తెలంగాణ రైజింగ్%-%2047' పాలసీ డాక్యుమెంట్ & గ్లోబల్ సమ్మిట్‌పై జరిగిన మీడియా సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి( పాల్గొన్నారు. ఈ సందర్భంగా

కోమటిరెడ్డి సోషల్ మీడియా వేదికగా ట్వీట్ పెట్టారు. 'సీఎం రేవంత్ పరిచయం చేసిన తెలంగాణ రైజింగ్%-%2047 విజన్, రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధికి స్పష్టమైన దిశను సూచిస్తోంది. ప్రణాళికబద్ధమైన అర్బన్ ఎకానమీ, రీజనల్ రింగ్ రోడ్లు, కొత్త ఎయిర్‌పోర్టులు, హైవే%-%పోర్ట్ కనెక్టివిటీ, గ్లోబల్ పెట్టుబడులను ఆకర్షించే విధానాలతో తెలంగాణను అభివృద్ధి చెందిన దేశాలు, ప్రపంచ నగరాలతో పోటీ పడే స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యం.
తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఆహ్వాన పత్రికలో తెలంగాణ చేనేతకు ప్రతీకగా
నిలిచే పోచంపల్లి కళాత్మకతను ప్రత్యేకంగా ప్రదర్శించినందుకు ముఖ్యమంత్రికి హృదయపూర్వక ధన్యవాదాలు. పోచంపల్లి కళాత్మకతను అంతర్జాతీయ వేదికపై నిలబెట్టే ఈ నిర్ణయం, రాష్ట్ర సాంస్కృతిక గౌరవానికి మరో ముఖ్యమైన గుర్తింపు. తెలంగాణను " మోడల్‌తో, 2034 నాటికి వన్ ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా, 2047 నాటికి త్రీ ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దడమే ఈరోజు ఆవిష్కరించిన విజన్ యొక్క ప్రధాన దిశ. తెలంగాణను గ్లోబల్ మ్యాప్‌పై మరింత బలంగా నిలబెట్టేందుకు మేమంతా కలిసి శ్రమిస్తాము. రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో ఇది మరో కీలక ముందడుగు" అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పోస్టు పెట్టారు.

# సినీ నటి ఆషికా రంగనాథ్ మేనమామ కూతురు ఆత్మహత్య

**హైదరాబాద్ పెన్ పవర్:** సినీ నటి ఆషికా రంగనాథ్ మామ కూతురు అచల్ (22) ఆత్మహత్య చేసుకుని చనిపోయింది. హసన్ ప్రాంతానికి చెందిన అచల్ బెంగళూరులోని పాండురంగ నగర్?లో ఉన్న బంధువుల ఇంట్లో ఆత్మహత్యకు పాల్పడింది. నవంబర్ 22న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పుట్టెనహళ్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. హసన్ జిల్లాకు చెందిన అచల్ ఇటీవలే తన ఇంజనీరింగ్ డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగంలో చేరడానికి బెంగళూరుకు వచ్చింది. ఇదే సమయంలో.. ఆమెకు తన దూరపు బంధువు మయాంక్‌తో పరిచయం ఏర్పడింది. ఈ పరిచయం కాస్తా స్నేహంగా మారింది. కానీ.. ఈ స్నేహమే ఆమెను ఆపదలోకి నెట్టేస్తుందని అచల్ కలలో కూడా ఊహించలేదు.కూతురి ఆత్మహత్యపై.. అచల్ తల్లి మాట్లాడుతూ.. మయాంక్ తన కూతురితో స్నేహంగా ఉండేవాడని, కానీ కొన్ని రోజులకు అతను తన పాడు బుద్ధి బయటపెట్టాడని.. తన కూతురితో శారీరక సంబంధం కోసం పట్టుబట్టాడని అచల్ తల్లి ఆవేదన వ్యక్తం చేసింది. అందుకు తన కూతురు ఒప్పుకోకపోవడంతో.. తన కూతురిపై దాడి చేసి, మానసికంగా హింసించాడని ఆమె కన్నీరుమున్నీరైంది. రాత్రింబవళ్లు ఫోన్ చేసి, సందేశాలు పంపి బెదిరించాడని, ఇదంతా చూసి విసిగిపోయిన అచల్ నవంబర్ 22న



పాండురంగ నగర్‌లోని తమ బంధువుల ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుందని అచల్ తల్లి తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. అచల్ మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించిన పోలీసులు పుట్టెనహళ్లి పోలీస్ స్టేషన్‌లో అసహజ మరణంగా కేసు నమోదు చేసుకున్నారు.
అచల్ మొబైల్ ఫోన్‌లో ఆమెను వేధిస్తూ మెసేజ్?లు.. వందల కాల్స్, బెదిరింపు సందేశాలు.. శారీరక సంబంధం కోరుతూ చాట్‌లు చూసిన ఆమె కుటుంబం పోలీస్ స్టేషన్‌లో మయాంక్?పై ఫిర్యాదు చేసింది. ఈ కేసులో.. ఐపీసీ సెక్షన్లు 306 (ఆత్మహత్యకు ప్రేరేపించడం), 354%ూ% (లైంగిక వేధింపులు), 506 (నేరపూరిత బెదిరింపు) కింద పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ ఘటన జరిగి 10 రోజులు గడిచినా.. నిందితుడు మయాంక్, అతని తల్లి మైనా ఇద్దరూ పరారీలో ఉన్నారని పోలీసులు చెబుతుండటంపై

అచల్ కుటుంబం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. తమ కూతురి ఆత్మహత్యకు కారణమైన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని అచల్ కుటుంబం డిమాండ్ చేసింది. ఈ ఘటనపై నటి ఆషికా రంగనాథ్ ఇప్పటికైతే నేరుగా స్పందించలేదు.

## దారితప్పి మూసవానిపేట తీరానికి చేరుకున్న బంగ్లాదేశ్ మత్స్యకారులు

**హైదరాబాద్ పెన్ పవర్:**సముద్రంలో చేపల వేటకు వెళ్లి దారితప్పిన 13 మంది బంగ్లాదేశ్ మత్స్యకారులు శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం మూసవానిపేట తీరానికి కొట్టుకొచ్చారు. రోజుల తరబడి ఆహారం, ఇంధనం లేక నీరసించిపోయిన వారిని స్థానిక మత్స్యకారులు, పోలీసులు సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు.వివరాల్లోకి వెళితే.. బంగ్లాదేశ్‌కు చెందిన 13 మంది మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లారు. తీవ్రమైన వాతావరణ పరిస్థితుల వల్ల వారు దారితప్పారు. సుమారు 15 రోజులకు సరిపడా తెచ్చుకున్న ఇంధనం, ఆహార సామగ్రి అయిపోవడంతో వారి పరిస్థితి దయనీయంగా మారింది. పశ్చిమ బెంగాల్, ఒడిశా తీరాల మీదుగా ప్రయాణిస్తూ చివరికి శ్రీకాకుళం జిల్లా తీరానికి చేరుకున్నారు.మూసవానిపేట తీరంలో అనుమానాస్పదంగా ఉన్న బోటును గమనించిన స్థానిక మత్స్యకారులు వెంటనే మెరైన్, స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. మెరైన్ సీఐ బి. ప్రసాదరావు, ఎస్సై జి. లక్ష్మణరావు తమ సిబ్బందితో కలిసి మూడు బోట్ల సాయంతో వారిని ఒడ్డుకు తీసుకొచ్చారు. "వారం రోజులుగా భోజనం లేదు. ఎటు వెళ్తున్నామో తెలియక చాలా భయపడ్డాం" అని బాధితులు తమ ఆవేదన వ్యక్తం చేశారు.ఒడ్డుకు చేరిన వెంటనే స్థానికులు వారికి చలిమంట వేసి, ఆహారం, నీళ్లు అందించి మానవత్వం చాటుకున్నారు. అనంతరం వారిని కళింగపట్నం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎలాంటి అనుమతులు లేకుండా దేశ సరిహద్దులు దాటినందుకు చట్టప్రకారం కేసు నమోదు చేస్తామని మెరైన్ సీఐ తెలిపారు. కాగా, ఇదే తరహా ఘటన 2008లో బుడగట్లపాలెం తీరంలో జరిగిందని స్థానికులు గుర్తుచేసుకుంటున్నారు.

# కొత్త క్యాలండర్ ను ఏ రోజు కొనాలి.. ఇంటికి తెచ్చుకొనేటప్పుడు పాటించాల్సిన నియమాలు ఇవే..!

**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రతి పనికి చాలామంది పండితులను వాస్తు పండితుల ను.. జ్యోతిష్య పండితులను సంప్రదిస్తారు.. ఇల్లు కొనాలన్నా.. బైక్?.. కారు ..తెచ్చుకోవాలన్నా.. పండితుల దగ్గరికి వెళ్లి మంచిరోజు తెలుసుకుంటారు. మరీ కొంతమందైతే పెన్ను.. పుస్తకం కొనాలన్నా జాతకం ప్రకారం కొంటారు. మరి ఏడాది పాటు రోజు చూసే క్యాలండర్? ను ఏ రోజు కొనాలి.. క్యాలండర్? కొనడానికి కూడా మంచి రోజు అవసరమా.. జ్యోతిష్య పండితులు ఏమంటున్నారు.. జ్యోతిష్య నిపుణుల ప్రకారం న్యూ క్యాలండర్? కొనేందుకు ఎలాంటి నియమాలు పాటించాలో ఈ స్టోరీలో తెలుసుకుందాం. . .!

కొత్త సంవత్సరం రాబోతుంది. దీంతో చాలా మంది తమ ఇంటిలో క్యాలెండర్ ఇప్పుడే మార్చేసుకుంటారు. నూతన క్యాలెండర్ ఇంటికి తెచ్చుకుంటారు. జ్యోతిష్యం ప్రకారం, గృహ సంబంధిత వస్తువులు (క్యాలండర్ వంటివి) మంచి రోజు చూసి కొనుగోలు చేయాలని పండితులు చెబుతున్నారు.




క్యాలండర్ వారాలు.. తేదీలే కాదు.. పండుగల వివరాలు.. నక్షత్రాలు, గ్రహాలు, తిథి, రుతువులు, పక్షం ఇలా ఎన్నో విషయాలను వివరిస్తారు. ఇంకా ఏ రోజు ఏ సమయం మంచిది.. ఏ సమయం మంచిది కాదు మొదలగు వివరాలు కూడా ఉంటాయి. ఇంతటి ప్రాధాన్యత గల క్యాలండర్? ను ఇంటికి సరైన సమయంలో తెచ్చుకోవాలని జ్యోతిష్య పండితులు చెబుతున్నారు.

**ఎప్పుడు తెచ్చుకోవాలి.**

జ్యోతిష్య పండితులు తెలిపిన వివరాల ప్రకారం నూతన క్యాలెండర్ సోమ, బుధ, గురు వారాల్లో తెచ్చుకుంటే అద్భుతంగా కలసి వస్తుందని చెబుతున్నారు.

సోమవారంనాడు క్యాలెండర్‌ని తెచ్చుకోవడం వలన చంద్రుని ప్రభావం పడి ప్రశాంతత ఉంటుంది. మానసిక ప్రశాంతతని పొందడానికి వీలవుతుంది. శ్రేయస్సు కలుగుతుంది. ఆనందం ఉండచ్చు. చంద్ర అనుగ్రహంతో సమస్యలన్నీ కూడా తీరిపోతాయి.

బుధవారం నాడు క్యాలెండర్‌ని ఇంటికి తెచ్చుకోవడం వలన కెరీర్‌లో విజయాలను అందుకోవచ్చు. శుభ ఫలితాలు కలిగి సంతోషంగా ఉండొచ్చు.

గురువారం నాడు క్యాలెండర్ తెచ్చుకోవడం చాలా మంచి రోజు. గురువారం నాడు ఇంటికి క్యాలెండర్‌ని తీసుకు రావడం వలన ఆర్థిక శ్రేయస్సు ఉంటుంది. అదృష్టం కూడా కలిసి వస్తుంది.

కొత్త క్యాలండర్?ను ఉదయం 11. 40 గంటల నుంచి మధ్యాహ్నం 12.20 గంటలలోపు కొనుగోలు చేయాలని చెబుతున్నారు.

**ఇంటికి తెచ్చిన తరువాత పాటించాల్సిన నియమాలు**

కొత్త క్యాలండర్‌ను ఇంటికి తీసుకువచ్చిన తరువాత ముందుగా దేవుడి దగ్గర పెట్టి చిన్న పూజ చేయాలి. అంటే పసుపు, కుంకుమ, గంధం అక్షింతలతో పూజించి.. ధూపం.. హారతి ఇవ్వాలి.

క్యాలండర్?ను ఎత్తైన, శుభ్రమైన ప్రదేశంలో చెక్క పీటలపై ఉంచండి నేలపై పెట్టకూడదు.

రాహుకాలంలో ఇంట్లోకి క్యాలండర్?ను తీసుకురావద్దు. ప్రవేశించకుండా చూసుకోండి.

అమావాస్య రోజు కొనుగోలు చేస్తే... ఆ రాత్రి ఇంట్లో దీపం వెలిగిస్తే శుభ సూచికమని పండితులు చెబుతున్నారు.

క్యాలండర్ మధ్యలో కుంకుమ తిలకంతో...శ్రీ... అని వ్రాయండి ... ఇది సంపదను ఆకర్షిస్తుందని చెబుతున్నారు.

## హైదరాబాద్ జీడిమెట్లలో దారుణం.. స్కూళ్లలో ఇలాంటి ఆయాలు కూడా ఉంటారు జాగ్రత్త.. చిన్నారిని ఎలా హింసిస్తుందో చూడండి..!




**హైదరాబాద్ పెన్ పవర్:**ఈరోజుల్లో భార్యాభర్త ఇద్దరు పని చేస్తే తప్ప ఇల్లు గడవని పరిస్థితి.. ముఖ్యంగా సిటీల్లో భార్యాభర్తలు ఇద్దరు తప్పనిసరిగా ఉద్యోగాలు చేయాల్సిన పరిస్థితి. భార్యాభర్త ఇద్దరు ఉద్యోగాలకు వెళ్లాల్సి వచ్చినప్పుడు పిల్లలను చూసుకునేందుకు ఇంట్లో పెద్దవారు ఉంటే ఓకే.. లేకుంటే వేరేదారి లేక చిన్నపిల్లలను ఆయాల దగ్గర వదిలేసి వెళ్లక తప్పని పరిస్థితి. హైదరాబాద్ లోని జీడిమెట్లలో ఓ స్కూల్లో జరిగిన ఘటన చూస్తే పిల్లలను ఆయాల దగ్గర వదలాలంటే భయపడతారు. జీడిమెట్ల పరిధిలోని షాపూర్ లో జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి...

జీడిమెట్ల పరిధిలోని షాపూర్ లో ఉన్న పూర్ణిమ స్కూల్లో దారుణం జరిగింది. నర్సరీ చదువుతున్న చిన్నారిపై పైశాచికంగా దాడికి పాల్పడింది అదే స్కూల్లో పని చేస్తున్న ఆయా. ఈ ఘటనను స్థానిక యువకుడు సెల్ ఫోన్ లో రికార్డ్ చేశాడు. చిన్నారిపై ఆయా విచక్షణారహితంగా దాడి చేస్తున్న తీరు చూస్తే ఎవరికైనా కోపం రాకమానదు. ఆయా పాశవికంగా దాడి చేయడంతో శనివారం సాయంత్రం నుంచి బాధిత చిన్నారి ఆహారం తీసుకోవడం లేదు. ఈ క్రమంలో తీవ్ర జ్వరంతో బాధపడుతున్న చిన్నారిని ఆసుపత్రికి తీసుకెళ్లారు తల్లిదండ్రులు. చిన్నారిపై పాశవికంగా దాడి జరిగినట్లు గుర్తించారు డాక్టర్లు. ఈ క్రమంలో పోలీసులకు ఫిర్యాదు చేశారు చిన్నారి తల్లిదండ్రులు. పాపపై జరిగిన దాడి వీడియో ఆధారంగా పోలీసులకు ఫిర్యాదు చేశారు తల్లిదండ్రులు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు ఆయాను అదుపులోకి తీసుకున్నారు.

## మంత్రి వివేక్ వెంకటస్వామికి..బర్త్ డే విషెస్ తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్: రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాస్త్ర శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి జన్మదినం సందర్భంగా పలువురు ప్రముఖులు బర్త్ డే విషెస్ తెలిపారు. ఆదివారం (నవంబర్30) మంత్రి వివేక్ వెంకటస్వామకి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారుసీఎం రేవంత్ రెడ్డి.నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. మరోవైపు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు కేకులు కట్ చేసి ఆయనకు పుట్టిన రోజు సందర్భంగా శు భాకాంక్షలు తెలిపారు.

# మన్ కీ బాత్ లో ప్రధాని మోదీ కరీంనగర్ కళాకృతుల ప్రస్తావన



**హైదరాబాద్ పెన్ పవర్:**మన్ కీ బాత్.. ప్రధాని మోదీ ప్రజలతో మమేకమయ్యే రేడియో ప్రోగ్రాం.. దేశంలో అత్యంత ప్రజాదారణ పొందిన వేదిక కూడా. ఈ ప్రోగ్రాంలో ప్రధాని మోదీ ప్రజలతో దేశాభివృద్ధి, సామాజిక విలువలు, జాతీయ చైతన్యం వంటి అంశాలపై ప్రజలతో తన ఆలోచనలను పంచుకుంటున్నారు. 2014లో ప్రారంభమైన ఈ కార్యక్రమం.. ప్రతి నెలా చివరి ఆదివారం ప్రసారం అవుతూ.. కోట్లాది మంది భారతీయుల హృదయాలను గెలుచుకుంది. ఎప్పటిలాగే ప్రధాని మోదీ తన 128వ మన్ కీ బాత్ ప్రోగ్రాం ను ఆదివారం (నవంబర్30) న నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణలోని కరీంనగర్ ప్రస్తావన తెచ్చారు ప్రధాని మోదీ. కరీంనగర్ లో తయారైన సాంప్రదాయ కళాకృతులు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందాయన్నారు. కరీంనగర్ కళాకృతులన వివిధ దేశాల ప్రధాన మంత్రులకు బహుకరించానని మోదీ తెలిపారు. కరీంనగర్ లో ప్రసిద్ధి చెందిన సాంప్రదాయ సిల్వర్ తో తయారైన బుద్ధుడు ప్రతిమను జపాన్ ప్రధానికి, సంప్రదాయ పూల ఆకృతితో ఉన్న సిల్వర్ మిర్రర్ ను
ఇటలీ ప్రధానికి బహుకరించానని ప్రధాని మోదీ చెప్పారు.

గత ఎపిసోడ్ (అక్టోబర్ 22 న) లో ప్రధాని మోదీ భారత గిరిజన నాయకుల స్ఫూర్తిదాయక జీవితాలను గుర్తు చేసుకున్నారు. ముఖ్యంగా తెలంగాణకు చెందిన గిరిజనోద్యమ నాయకుడు కొమురం భీమ్ గురించి ప్రస్తావిస్తూ, ఆయన త్యాగం, ధైర్యం, నాయకత్వం గురించి సుదీర్ఘంగా మాట్లాడారు. కొమురం భీం గిరిజన సమాజంలో ఓ స్ఫూర్తిదాయక దీప్తి అన్నారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన కొమరం భీమ్ ధైర్యం.. భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో ఓ కీలక అధ్యాయమని మోదీ గుర్తు చేశారు.

# సీఎం కొడుకు పెళ్లి ఇంత సింపుల్ గానా..? సామూహిక వివాహాలతో పాటే..



**హైదరాబాద్ పెన్ పవర్:**భోపాల్: మన దేశంలో ఒక కార్పొరేటర్ తన కొడుకుకో, కూతురికో పెళ్లి చేస్తేనే కోట్లు ఖర్చు పెట్టి.. ఆకాశమంత పందిరి.. భూదేవంత పీట వేసి.. అంగరంగ వైభవంగా పెండ్లి చేస్తుంటారు. డీజే, సంగీత్, బారాత్ అని పెళ్లికి ముందు.. పెళ్లి తర్వాత కోట్లు ఖర్చు చేసి అట్టహాసంగా పెళ్లిళ్లు చేస్తుంటారు. ఇక.. ఎమ్మెల్యేలు, మంత్రుల కొడుకులు, కూతుర్ల పెళ్లిళ్ల గురించైతే ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కూతురి పెళ్లికి 5 వందల కోట్లు ఖర్చు చేసిన రాజకీయ నాయకులు ఉన్న దేశం మనది. అలాంటి ఇదే దేశంలో ఒక ముఖ్యమంత్రి తన కొడుకు పెళ్లిని 2025లో నిరాడంబరంగా చేశారంటే నమ్మగలమా..! ఏంటి.. సీఎం కొడుకు పెళ్లి అంత సింపుల్?గా చేయడమా..? అని విస్తుపోవడం ఖాయం.

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ తన కొడుకు పెళ్లిని ఇలానే జరిపించారు. 21 జంటల సామూహిక వివాహాలతో పాటే తన కొడుకు డాక్టర్. అభిమన్యు యాదవ్ పెళ్లిని కూడా మధ్యప్రదేశ్ సీఎం జరిపించేశారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ చిన్న కుమారుడు డాక్టర్ అభిమన్యు యాదవ్ ఆదివారం ఉజ్జయినిలోని క్షిప్రా నది ఒడ్డున జరిగిన సామూహిక వివాహ వేడుకలో డాక్టర్ ఇషితా పటేల్‌ను పెళ్లి చేసుకున్నారు.బాబా రాందేవ్, బాగేశ్వర్ ధామ్ ప్రధాన పూజారి పండిట్ ధీరేంద్ర శాస్త్రి కూడా ఉజ్జయినిలో జరిగిన ఈ సామూహిక వివాహ వేడుకకు హాజరై వివాహం చేసుకున్న 22 జంటలను ఆశీర్వదించారు. కొడుకు వివాహాన్ని నిరాడంబరంగా చేయాలని ఆలోచన చేసిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిని అతిథులు ప్రశంసించారు. ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ కుమారుడి వివాహ వేడుకకు కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, గవర్నర్ మంగుభాయ్ పటేల్, మంత్రులు కైలాష్ విజయ్‌వర్గియ, విశ్వాస్ సారంగ్, కరణ్ సింగ్‌తో పాటు ప్రభుత్వంలోని పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు హాజరయ్యారు. భారతదేశంలో పెండ్లికి ఎక్కువ ఖర్చు చేయడానికి మొదటి కారణం.. చుట్టూ ఉన్న సమాజం. సమాజంలో పరువు, ప్రతిష్టలను నిలబెట్టుకునేందుకు తల తాకట్టు పెట్టయినా సరే ఘనంగా పెండ్లి చేయాలనుకుంటున్నారు పేరెంట్స్. అలా చేయలేదంటే రేపటి రోజున సమాజంలో తమని చిన్న చూపు చూస్తారేమో.. అనే భావన పేరెంట్స్ మనసులో ఉంటోంది. అదే ఆడపిల్ల తల్లిదండ్రులయితే.. పెండ్లి గ్రాండ్?గా చేయకపోతే వియ్యాల వారి ముందు మాట వస్తుందనే ఆలోచనతో విపరీతంగా ఖర్చు పెట్టేస్తున్నారు.ఇలా సొసైటీ గురించి ఆలోచించి.. ఒత్తిడికి లోనవుతున్నారు. అదే ఖర్చు పెంచడానికి దారితీస్తోంది. అలా పెండ్లి ఖర్చుకి సామాజిక ఒత్తిడి మొదటి కారణంగా ఉంటోంది. అలాంటిది.. కోట్లు ఖర్చు పెట్టే స్థోమత ఉన్నా కొడుకు పెళ్లి ఇంత నిరాడంబరంగా జరిపించి స్ఫూర్తిదాయకంగా నిలిచిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్?పై ప్రశంసల జల్లు కురిసింది.

# భారత్‌లో స్టార్‌లింక్ సేవల ప్రారంభానికి సర్వం సిద్ధం: ఎలాన్ మస్క్

- గ్రామీణ, మారుమూల ప్రాంతాలకు ఇంటర్నెట్ అందించడమే ప్రధాన లక్ష్యం
- ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఉచితంగా సేవలు అందిస్తామని మస్క్ వెల్లడి
- భూమికి దగ్గరగా ఉండే ఉపగ్రహాలతో హై-స్పీడ్, లో-లేటెన్సీ కనెక్టివిటీ
- ఇప్పటికే ఉన్న టెలికాం కంపెనీలకు స్టార్‌లింక్ పోటీ కాదని స్పష్టత




**హైదరాబాద్ పెన్ పవర్:** స్పేస్ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ తమ స్టార్‌లింక్ ఇంటర్నెట్ సేవలను భారత్‌లో ప్రారంభించేందుకు ఆసక్తిగా ఉన్నట్లు తెలిపారు. తక్కువ ఖర్చుతో, నమ్మకమైన ఇంటర్నెట్ సేవలను, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు నెట్ కనెక్టివిటీ అందించడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రముఖ ఇన్వెస్టర్ నిఖిల్ కామత్‌తో 'పీపుల్ ఆఫ్ డబ్ల్యూటీఎఫ్' పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. స్టార్‌లింక్ ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా 150 దేశాల్లో తన సేవలను అందిస్తోంది.భూమికి దగ్గరగా, సుమారు 550 కిలోమీటర్ల ఎత్తులో తిరిగే వేలాది ఉపగ్రహాల ద్వారా హై–స్పీడ్ ఇంటర్నెట్ అందిస్తామని మస్క్ వివరించారు. ఈ ఉపగ్రహాల మధ్య లేజర్ లింకులు ఉంటాయని, దీనివల్ల భూమిపై ఫైబర్ కేబుల్స్ దెబ్బతిన్నా ఇంటర్నెట్ సేవలకు అంతరాయం కలగదని చెప్పారు. సాధారణంగా 36,000 కిలోమీటర్ల ఎత్తులో ఉండే జియోస్టేషనరీ శాటిలైట్లతో పోలిస్తే, స్టార్‌లింక్ ఉపగ్రహాలు వేగవంతమైన కనెక్టివిటీని అందిస్తాయని ఆయన తెలిపారు.ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు స్టార్‌లింక్ చాలా ఉపయోగకరంగా ఉంటుందని మస్క్ అన్నారు. వరదలు, భూకంపాలు వంటి సమయాల్లో భూమిపై ఉన్న నెట్‌వర్క్ వ్యవస్థలు దెబ్బతిన్నా, స్టార్‌లింక్ శాటిలైట్లు పనిచేస్తూనే ఉంటాయని తెలిపారు. అంతేకాదు, విపత్తుల సమయంలో ఉచితంగా ఇంటర్నెట్ అందిస్తామని ఆయన వెల్లడించారు. ఇటీవల రెడ్ సీ కేబుల్స్ తెగిపోయినప్పుడు కూడా స్టార్‌లింక్ సేవలు నిరంతరాయంగా కొనసాగాయని గుర్తుచేశారు.
స్టార్‌లింక్ ఇప్పటికే ఉన్న టెలికాం కంపెనీలకు పోటీ కాదని మస్క్ స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఫైబర్ కేబుల్స్ వేయడం, సెల్ టవర్లు నిర్మించడం ఖర్చుతో కూడుకున్నదని, అలాంటి చోట్ల తమ సేవలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. అయితే, జనసాంద్రత ఎక్కువగా ఉన్న పట్టణ ప్రాంతాల్లో స్టార్‌లింక్ సమర్థంగా పనిచేయలేదని, అక్కడి స్థానిక నెట్‌వర్క్‌లతో పోటీ పడటం భౌతికంగా సాధ్యం కాదని వివరించారు.

# కొండగట్టు అగ్నిప్రమాద ఘటనపై కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయ సమీపంలో జరిగిన ఘోర అగ్నిప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం కారణంగానే భారీ ఆస్తి నష్టం జరిగిందని ఆరోపించారు. సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలను ఆదుకోవాలని, ఒక్కో కుటుంబానికి రూ. 30 లక్షల ఆర్థిక సహాయం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ ఘటనపై చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌తో ఫోన్‌లో మాట్లాడిన కేటీఆర్, నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో సుమారు 30 దుకాణాలు పూర్తిగా కాలిపోయి, దాదాపు కోటి రూపాయల ఆస్తి నష్టం జరగడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి కోసం అప్పులు చేసి దుకాణాలు పెట్టుకున్న పేద, మధ్యతరగతి కుటుంబాలు రోడ్డున పడ్డాయని విచారం వ్యక్తం చేశారు.అగ్నిమాపక శకటాలు సకాలంలో ఘటనా స్థలానికి చేరుకోకపోవడమే నష్టం పెరగడానికి ప్రధాన కారణమని కేటీఆర్ విమర్శించారు. జగిత్యాల ఫైరింజన్ మరమ్మతులో ఉండటం, వచ్చిన మరో ఇంజన్ పనిచేయకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని మండిపడ్డారు. ఈ వైఫల్యానికి రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలన్నారు.
ప్రమాదం జరిగిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు తక్షణ సాయం అందించిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను కేటీఆర్ అభినందించారు. నష్టపోయిన కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం స్పందించి పరిహారం అందించకపోతే, పార్టీ తరఫున ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

## ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను రాయితో కొట్టాడు.. హైదరాబాద్‌లో ఘటన.. ఎందుకిలా చేశావని అడిగితే..



**హైదరాబాద్ పెన్ పవర్:** విధుల్లో ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుల్‌పై యువకుడు దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నవంబర్ 26వ తేదీన సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తపేట చౌరస్తా దగ్గర విధుల్లో ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుల్ అప్పారావుపై ద్విచక్రవాహనదారుడు భరత్ రాయితో దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. హెల్మెట్ లేకపోవడంతో చలాన్ వేయడం పట్ల అసహనం చెందిన భరత్ ద్విచక్ర వాహనం అక్కడే వదిలేసి వెళ్లి, 15 నిమిషాల తర్వాత తిరిగి వచ్చి కానిస్టేబుల్‌పై రాయితో దాడి చేసి, పోలీసుల ట్యాబ్‌ను ధ్వంసం చేసినట్లు పోలీసులు తెలిపారు. స్థానికులు అతడిని పట్టుకుని పోలీసులకి అప్పగించారు. కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు సరూర్ నగర్ పోలీసులు వెల్లడించారు. రాయితో కొట్టడంతో సదరు ట్రాఫిక్ కానిస్టేబుల్?కు తీవ్ర గాయమైంది. గాయం నుంచి రక్తం ధారలా కారి రోడ్డుపై పడింది. రోడ్డుపై రక్తం పడిన దృశ్యాలు స్పష్టంగా కనిపించాయి. దెబ్బ తగిలిన వెంటనే కానిస్టేబుల్ కుప్పకూలి రోడ్డుపై పడిపోయాడు. గాయపడిన కానిస్టేబుల్ అప్పారావును స్థానికులు సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. తన ఫోన్?ను పగలగొట్టాడని, బైక్ కీస్ గుంజుకున్నాడని దాడి చేసిన యువకుడు ఆరోపించాడు. ఆ యువకుడు మద్యం మత్తులో కానిస్టేబుల్?పై ఈ దాడి చేశాడేమోననే అనుమానాలున్నాయి.పోలీస్ అధికారులు, ఉపాధ్యాయులు, ఆర్టీసీ సిబ్బంది తదితర ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్ ఇప్పటికే హెచ్చరించిన సంగతి తెలిసిందే. విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులపై దాడులు చేస్తే నిందితులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. అవసరమైతే హిస్టరీ షీట్లు తెరుస్తామన్నారు. క్షణికావేశంలో చేసే చిన్న పొరపాటు జీవితాంతం బాధ కలిగించేలా మారుతుందని ప్రజలను అప్రమత్తం చేశారు.

## హైదరాబాద్ రాయదుర్గంలో అపార్ట్ మెంటులో అగ్నిప్రమాదం.. దీపం సోఫా మీద పడి..



**హైదరాబాద్ పెన్ పవర్:** రాయదుర్గంలోని ఓ అపార్ట్ మెంటులో అగ్నిప్రమాదం జరిగింది. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏఐజీ హాస్పిటల్ దగ్గర ఉన్న మేఘ ఎడిఫైస్ అపార్ట్ మెంటులో అగ్ని ప్రమాదం జరిగింది. ఆదివారం ( నవంబర్ 30 ) జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. రాయదుర్గంలో ఏఐజీ హాస్పిటల్ దగ్గర ఉన్న మేఘ ఎడిఫైస్ అపార్ట్ మెంటులో నాలుగో ఫ్లోర్ లోని 401 ఫ్లాట్ లో మంటలు చెలరేగాయి.పూజ దీపం సోఫా మీద పడటంతో అగ్నిప్రమాదం జరిగింది. దీపం పడటంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెస్తున్నారు. ఈ ఘటనలో ప్రాణనష్టం సంభవించకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మాకు ఆడుకునే స్థలం దొరికింది.. హైడ్రా జిందాబాద్ అంటూ చిన్నారుల ర్యాలీ




**హైదరాబాద్ పెన్ పవర్:** హైడ్రా వలన తమకు ఆడుకునే స్థలం దొరికిందని నవంబర్ 30 న హైదరాబాద్ లోని బాచుపల్లి ఏరియాలో చిన్నారులు ర్యాలీలు నిర్వమించారు. హైడ్రా జిందాబాద్ అంటూ ర్యాలీ చేపట్టారు. పార్కులు కాపాడినందుకు హైడ్రాకు చిన్నారుల ధన్యవాదాలు తెలిపారు.

ఇటీవల బాచుపల్లి లో 600 గజాలు, 1500 గజాల రెండు పార్కులకు రక్షణ కల్పించింది హైడ్రా. ఈ సందర్భంగా కాకతీయ కాలనీ చిన్నారులు ప్లకార్డులతో చిన్నారులు నినాదాలు ఇస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రాణవాయువు ఇచ్చే పార్కును కాపాడినందుకు హైడ్రాకు కృతజ్ఞతలు. హైడ్రా వల్లే ఈ పార్కులు నిలిచాయి.. పార్కుల్లో మొక్కలు నాటి సంరక్షిస్తాం.. అంటూ ప్రతిజ్ఞ చేశారు చిన్నారులు.

## హైదరాబాద్ లోని లెమన్ ట్రీ రెడ్ ఫాక్స్ హొటల్ కు బాంబు బెదిరింపులు..



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ మాదాపూర్ లోని లెమన్ ట్రీ రెడ్ ఫాక్స్ హొటల్ కు బాంబు బెదిరింపులు కలకలం రేపాయి. ఆదివారం ( నవంబర్ 30 ) ఉదయం 8 గంటలకు మెయిల్ ద్వారా బాంబు పెట్టినట్లు సమాచారం ఇచ్చారు గుర్తు తెలియని వ్యక్తి. మెయిల్ అందిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించారు హొటల్ సిబ్బంది. హొటల్ సిబ్బంది సమాచారంతో రంగంలోకి దిగిన మాదాపూర్ పోలీసులు బాంబు స్క్వాడ్, సెక్యూరిటీ వింగ్, డాగ్ స్క్వాడ్ లతో తనిఖీలు నిర్వహించారు.సుమారు మూడు గంటల పాటు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించిన పోలీసులు ఎలాంటి బాంబు కానీ.. పేలుడు పదార్థాలు కానీ లేవని నిర్ధారించారు. దీంతో హొటల్ యాజమాన్యం ఊపిరి పీల్చుకుంది. ఈ ఘటనపై హొటల్ యాజమాన్యం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.బాంబు బెదిరింపులు ఆకతాయిల పనేనా లేక నిజంగా కుట్ర ఉందా అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. హైదరాబాద్ లో నిత్యం బిజీగా ఉండే మాదాపూర్ లాంటి ఏరియాలో ఉన్న హొటల్ కు బాంబు బెదిరింపులు రావడంతో సీరియస్ గా తీసుకున్నారు పోలీసులు. బెదిరింపు మెయిల్ పంపిన గుర్తు తెలియని వ్యక్తిని పట్టుకునే పనిలో పడ్డారు పోలీసులు.

# అత్యవసరమైతే తప్ప బయటకు రాకండి




**హైదరాబాద్ పెన్ పవర్:** నైరుతి బంగాళాఖాతం 'దిత్వా' తుపాను రాబోయే 24 గంటలు ఉత్తర తమిళనాడు- పుదుచ్చేరి తీరాలకు సమాంతరంగా కదిలే అవకాశం ఉంది. అయితే తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాల్లో కుండపోతల వానలు మొదలయ్యాయి. గంటకు 160 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తున్నాయి. అయితే ఆంధ్రప్రదేశ్ లోనూ దిత్వా తుపాను ఎఫెక్ట్ బలంగా చూపుతుందని వాతావరణ శాఖ చెబుతుంది. ముఖ్యంగా ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో ప్రజలు ప్రజలు బయటకు రాకపోవడమే మంచిదని సూచిస్తారు. దిత్వా తుఫాను భారత్ వైపు దూసుకొస్తోంది. దీని ప్రభావంతో దక్షిణకోస్తా, రాయలసీమ జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ పేర్కొంది.


**బలమైన గాలులు...**

కోస్తాతీరం వెంబడి గంటకు 45 నుంచి 65 కి.మీ. వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశముంది. నెల్లూరు, తిరుపతి, ప్రకాశం జిల్లాల ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలి. అవసరమైతేనే బయటికి వెళ్లండి. అత్యవసర సహాయం కోసం నెల్లూరు, కడప, వెంకటగిరిలో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయి.దిత్వా తుఫాను తీరానికి చేరువవుతున్న సమయంలో తమిళనాడు, పుదుచ్చేరికి వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ఇచ్చింది. తమిళనాడులోని కడలూరు, నాగపట్నం, మయిలాడుతురై, విల్లుపురం, చెంగల్పట్టు జిల్లాలతోపాటు పుదుచ్చేరిలోని కారైకల్ ప్రాంతంలో భారీ వర్షాలు పడే ఛాన్స్ ఉందని హెచ్చరించింది. పలు ప్రాంతాల్లో ఇప్పటికే గాలులతో కూడిన వర్షం మొదలయింది.

**జాతీయ రహదారులపై ప్రయాణం...**

అత్యవసర సహాయక చర్యల కోసం నెల్లూరు, కడపలో రెండు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, వెంకటగిరిలో మూడు ఎస్డీఆర్ఎఫ్ బృందాలను నియమించింది. అదనంగా మరో 3 బృందాలు సిద్ధంగా ఉంచారు. కంట్రోల్ రూమ్ లను ఏర్పాట చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈ మూడు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ మూడు జిల్లాల ప్రజలు ప్రయాణాలు మానుకోవాలని, అలాగే ఈ జిల్లాల మీదుగా జాతీయ రహదారులపై వెళ్లే వారు కూడా తమ ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని సూచించింది. ఇప్పటికే కోస్తా తీరంలో మత్స్యకారులను వేటకు వెళ్లవద్దని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించింది. ఈరోజు, రేపు డేంజర్ అని చెప్పింది.

# కరీంనగర్ జిల్లాలో ఘోర ప్రమాదం.. రెండు బైకులు ఢీకొని పడిపోయినవారిని వేగంగా వచ్చి ఢీకొన్న ట్రక్కు...




**హైదరాబాద్ పెన్ పవర్:** కరీంనగర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆదివారం ( నవంబర్ 30 ) జరిగిన ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా మరొకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. కరీంనగర్ రురల్ మండలం నుగునూరు శివారులోని చమనపల్లి రోడ్ లో ఉన్న వైన్ షాపు దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. రెండు బైకులు ఢీకొని పడిపోయినవారిని వేగంగా వచ్చి ఢీకొట్టింది ట్రక్కు. దీంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా.. ,మరో మహిళకు తీవ్ర గాయాలయ్యాయి.ఈ ఘటనలో గాయపడ్డ మహిళను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మహిళ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. ఇదిలా ఉండగా.. తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తమిళనాడు ఆర్టీసీకి చెందిన రెండు బస్సులు ఢీకొన్న ఘటనలో 11 మంది చనిపోయారు. 40 మందికి గాయాలయ్యాయి. తమిళనాడులోని శివగంగ జిల్లాలో ఆదివారం ఈ ఘోరం జరిగింది. తమిళనాడు రాజధాని చెన్నైకి 460 కిలోమీటర్ల దూరంలో శివగంగ ఉంది. శివగంగ జిల్లా కుంద్రకుడి సమీపంలోని కుమ్మన్ గుడి దగ్గర ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. రెండు బస్సుల్లో ఒక బస్సు తిరుప్పూరు నుంచి కారైకుడి వెళు తుండగా.. మరో బస్సు కారైకుడి నుంచి దిండిగల్ వైపు వెళుతోంది. సమతువపురం దగ్గర ఎదురెదురుగా వచ్చిన ఈ రెండు బస్సులు ఢీకొన్నాయి. రెప్పపాటు సమయంలో ఈ ఘటన జరిగింది. 9 మంది స్పాట్?లోనే చనిపోయారు. మరో ఇద్దరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయారు.

# ఇంట్లో దేవతా విగ్రహాలు.. నియమాలేంటి?



**హైదరాబాద్ పెన్ పవర్:**ఇంట్లో దేవతా విగ్రహాలను (రాతి, వెండి, రాగి, ఇత్తడి) పెట్టుకోకూడదని కొందరు అంటున్నారు. పెట్టుకుంటే రోజూ వాటికి శాస్త్రబద్ధంగా అన్ని పూజా సంస్కారాలూ ఆచరించాలట. కానీ సాధారణ గృహస్తులు రోజూ అలా అన్ని పూజలు చేయడం సాధ్యం కాదు కదా! కొందరేమో రెండంగుళాల సైజు వరకూ విగ్రహాలు పెడితే అలా చేయనక్కర్లేదని, కొందరేమో ఆరంగుళాలలోపు ఉంటే పర్లేదనీ చెబుతున్నారు. అసలు ఇంట్లో విగ్రహాలు పెట్టుకోవచ్చా? అయితే వాటికి ఏం చేయాలి? ఈ విషయంలో ఉన్న విధి నిషేధాలు ఏంటి? శాస్త్రాలు ఏం చెబుతున్నాయో వివరిస్తారా? – చైతు

సనాతన ధర్మంలో మానవుడు తరించడానికి “సగుణోపాసన, నిర్గుణోపాసన” అని రెండు రకాల ఉపాసనా పద్ధతులను ఏర్పాటు చేశారు. నిర్గుణోపాసన అంటే దైవ మంత్రాన్ని ఉపాసన చేస్తూ ఆ మంత్ర దేవతను మనోనేత్రంతో దర్శించడం. తద్వారా ఆ దేవత అనుగ్రహానికి పాత్రులు కావడం. అయితే, ఇది అందరికీ సాధ్యమయ్యే విషయం కాదు. దీనికి చాలా నిగ్రహం కావాలి. అందువల్ల మన సంప్రదాయంలో విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఈ విగ్రహారాధనను సగుణారాధన అని పిలుస్తారు. దీనికి సంబంధించి అనేక నియమాలను ఏర్పాటు చేసి నిగమం అనగా వేదం, వేదాలలో దేవతామూర్తులకు సంబంధించిన ఆరాధనా పరమైన విషయాల్ని తెలిపే ఆగమ శాస్త్రాన్ని అందించారు.ఆగమశాస్త్రాన్ని అనుసరించి దేవాలయంలో ప్రతిష్ఠించే మూర్తులు ఎలా ఉండాలి? ఎంత ప్రమాణంలో ఉండాలి? ఆయా దేవతలకు ద్వారపాలకులు ఎవరు? ఏ స్థానంలో ఏ దేవతామూర్తులను ఏర్పాటు చేయాలి? ఎలా ఏర్పాటు చేయాలి? దేవాలయాలకు సంబంధించిన గోడలలోనూ ఆయా దిక్కులకు ఉండే కోష్ట దేవతలను ఎలా ఏర్పాటు చేయాలి వంటి విషయాలతో పాటు ఏ మూర్తిని ఏ విధంగా ఆరాధించాలనే విషయాలను సవివరంగా, సమగ్రంగా, శాస్త్రీయంగా తెలియజేశారు. ఆయా దేవతారాధనకు సంబంధించిన నియమాలనూ అందించారు.

**విగ్రహాలు ఎంత ఎత్తులో ఉండాలి?**

గృహస్థులైనవారు గృహదేవతారాధనలో ఈ విగ్రహాలను ఏర్పాటు చేసుకోవడానికి అవసరమైన నియమాలు కూడా శాస్త్రంలో చెప్పారు. ముఖ్యంగా పసిడి, వెండి, రాగి, కంచు, ఇత్తడి, ఇనుము, సీసం వంటి అష్ట లోహాలతో నిర్మించిన, దారు(చెక్క), శిలా(రాతి) విగ్రహాలు బొటనవేలి కంటే తక్కువ ఎత్తులో ఉండాలని, ఇందులోని ప్రధాన నియమం అంతకంటే ఎత్తైన విగ్రహాలను పూజా మందిరంలో ఉంచరాదు. దీనికి ప్రధాన కారణమేంటంటే.. అంగుష్ఠ ( బొటనవేలు) ప్రమాణం కంటే ఎత్తైన విగ్రహాలను పూజించేందుకు ఆవాహన, విసర్జన మంత్రాలతో సంభవిత ఉపచారాలతో నియమబద్ధంగా పూజించాలి. ఆ విధంగా చేయకపోతే చేసిన పూజలకు తగిన ఫలితం లభించదని శాస్త్రంలో పేర్కొన్నారు.

ప్రత్యేకమైన పూజలలో పెద్ద విగ్రహాలను ఏర్పాటుచేసి అప్పటికప్పుడు ప్రాణప్రతిష్ఠ చేసి, పూజ అయిన తరువాత ఉద్వాసన చేసే సంప్రదాయాన్ని కూడా మహర్షులు చెప్పారు. ఈ మధ్యకాలంలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్, గన్ మెటల్ వంటి పదార్థాలతో విగ్రహాలను తయారు చేస్తున్నారు. ఇవి అలంకరణగా మాత్రమే ఏర్పాటు చేసుకోవాలి తప్ప పూజకు పనికిరావని గ్రహించాలి. అదేవిధంగా వేద శాస్త్ర పురాణాల్లో పేర్కొన్న దేవతామూర్తులను మాత్రమే ఆరాధించాలి తప్ప లౌకికమైన రూపాలను పూజించరాదు.

శ్రీకృష్ణ పరమాత్మ భగవద్గీతలో చెప్పినట్లు “తస్మాచ్ఛాస్త్రం ప్రమాణంతే కార్యాకార్యవ్యవస్థితౌ” మానవుడు ఆచరించదగిన విహిత కర్మలన్నింటినీ శ్రుతి స్మృతి పురాణాల్లో వివరంగా పేర్కొన్నారు. అందువల్ల అటువంటి శాస్త్రాన్ని అనుసరిస్తేనే సత్ఫలితాలను పొందగలుగుతారు. అలాకాకుండా బుద్ధికి తోచినట్లు విపరీత ధోరణిలో ఆచరించినట్లయితే “న ససిద్ధి మావాప్నోతి – న సుఖం నాపరాంగతిం” అనగా అనుకూల ఫలములు కాకుండా ప్రతికూలతలు పొందెదరు. సగుణోపాసన అయినా నిర్గుణోపాసన అయినా భగవదారాధనకు ప్రధానంగా కావాల్సింది శ్రద్ధ, భక్తి విశ్వాసాలే.


ఆరాధనలో మనం వినియోగించే వస్తువులేంటీ? వాటి ఖరీదు ఎంత? పరిమాణం ఎంత అనేది భగవంతుడు చూడడు. ఎంత భక్తి శ్రద్ధలతో వాటిని మనం సమర్పించామనేదే ప్రధానం. ఇదే విషయం భగవద్గీతలో గీతాచార్యుడు తెలియజేశారు.

**పత్రం పుష్పం ఫలం తోయం యో మే భక్త్యా ప్రయచ్ఛతి?**

**తదహం భక్త్యుపహృతమ్ అశ్నామి ప్రయతాత్మనః??**

అందువల్ల, ఈ చరాచర జగత్తుకు కర్త, భర్త, ధర్త, హర్త అయిన పరమాత్మను నిశ్చలమైన మనస్సుతో, నిర్మలమైన బుద్ధితో, శ్రద్ధాసక్తులతో, పరిపూర్ణమైన విశ్వాసంతో పూజించి తరింతురు గాక!

# బ్లాంక్ చెక్ మీద సంతకం...రిస్క్ చేయాల్సిందే !




**హైదరాబాద్ పెన్ పవర్:**జీవితం అంటే మూడు అక్షరాల మాదిరిగా సింపుల్ గా ఉండదు, అందంగా అంతకంటే ఉండదు, జీవితంలో ఎన్నో మలుపులు ఎన్నో పిలుపులు ఉంటాయి. నిన్న నేడు అయ్యే వేళ పక్క వారు మెల్లగా జారుకుంటారు, కొత్త వారు జత చేరుతారు, ఇక్కడ ఎవరూ ఎవరికీ శాశ్వతం కాదు, ఆ మాటకు వస్తే నీకు నీవే శాశ్వతం కాదు, అంతా టైం బట్టే సాగుతుంది. ఎవరి టైం వస్తే వారికి జరగాల్సింది జరిగి తీరుతుంది. అలాగని తీరిగ్గా కూర్చుంటే అసలు కుదరదు, నీ పని నీవు చేయాల్సిందే. కాలం అనే రైలు బండిలో ప్రయాణం ఎపుడో మొదలెట్టేశావు. అమ్మ కడుపులో నుంచి బయటకు వచ్చిన తొలి సెకన్ నుంచే ఈ ప్రయాణం స్టార్ట్ అయింది. అది ఆగేది నీ అలుపుతో కాదు, ఆగాల్సిన సమయంలో ఆగుతుంది. ఇక అది నీ రాతలోనూ చేతిలోనూ ఉందనుకుంటే వేరే లెక్క. అలాంటి నమ్మకాలు పెట్టుకున్నా ఒక తాత్వికుడిగా అయినా జీవితాన్ని సాగించాల్సిందే, బతుకు బండి లాగించాల్సిందే.

**సేఫ్ గేం ఉండదు :**

జీవితంలో సేఫ్ గేం అన్నదే ఉండదు, అడుగడుగున ముళ్ళ పొదలు, కొండలు లోయలు గుట్టలు ఎక్కీ దిగే లోగానే పుణ్య కాలం గడచిపోతుంది, ఎంత చమట చిందించావు అన్నది ఒక్కోసారి లెక్కలోకే రాదు, రక్తం ఎంత మరిగించినా లక్ష్యం చేరుకోకపోనూ వచ్చు, జీవితం అనే ఆటలో ఎక్కువ సార్లు ఓటమి పాలూ కావచ్చు. అయినా తప్పని ఆట ఇది. నీకు నీవే ఆడాల్సిన ఆట కూడా ఇదే. దెబ్బలు తగలకుండా కసి కందకుండా సున్నితంగా ఆడతాను అనడానికి ఇదేమీ నీవు ఎంచుకున్న ప్లే గ్రౌండ్ కాదు, ఇక్కడ రూల్స్ నీ కోసం బ్రేక్ కానే కావు, సడలింపులు అంతకంటే ఉండవు. అందువల్ల సేఫ్ గేం ఆడతాను అని అనుకుంటే అదే అసలైన రిస్క్ అని తెలుసుకోవాల్సిందే.

**ఎమోషన్స్ ఎంతున్నా :**

జీవిత ప్రయాణంలో ఎమోషన్స్ ఎన్నో ఉంటాయి, బంధాలు చుట్టేస్తాయి, తెలియని పాశాలు అడ్డుపడతాయి. కానీ నీకు సంకల్పబలం ఉంటే అవన్నీ మబ్బుల మాదిరిగా తేలిపోతాయి. ముందే చెప్పుకున్నట్లు ఏ బంధమూ నీది కాదు, నీతో తుదికంటా వెంట రాదు, అందువల్ల నీకు నీవే అనుకుని సాగించాల్సిన పోరాటం ఇది. ఈ జీవితంలో ఏమి సాధించాం అన్నది ఎంత ముఖ్యమో, ఏ దిశగా వెళ్తున్నామన్నది అంతే ముఖ్యం. అందువల్ల ఎమోషన్స్ కి కట్టుబడి ప్రయాణం ఆపేద్దామనుకున్నా ఏ బంధమో శ్రీరామ రక్షగా మారి రక్షిస్తుందని అనుకున్నా పప్పులో కాదు తప్పులో కాలేసినట్లే.

**ఫేస్ చేయాల్సిందే :**

నా వల్ల కాదు అన్న మాట ఎన్నడూ రాకూడదు, అసలు ఆ మాట అనే హక్కు కూడా నీకు లేదు, ఎందుకంటే నీవు తెలియకుండానే ఈ ఆటలోకి వచ్చేశావు. అన్ని కండిషన్స్ నీ ఒప్పేసుకుని మరీ బరిలోకి దూకేశావు. అందువల్ల ప్రతీ సెకన్ అప్రమత్తమే నీకు కొండంత బలం కావాలి కానీ బేలతనం, జాలి తనం అన్నది అసలు కూడదు, నీ కఠిన పరీక్షను నేను తట్టుకోలేను, దీనిని నేను ఫేస్ చేయలేను అని వెనక్కు వెళ్ళాలనుకున్నా కుదిరే వ్యవహారం కాదు, ఇంతకు ఇంత వడ్డీలు కట్టి మరీ కఠిన పరీక్ష నీకు మళ్ళీ మళ్ళీ ఎదురవుతుంది. అందువల్ల నీవు దేనికైనా రెడీ అన్నట్లు ఉంటే ఈ జీవితం అనే ఆటలో పోటీలో ఉండగలుగుతావు.

**మిడిల్ డ్రాప్ అంటే :**

మరణం అన్నది సహజ ప్రక్రియ. అది దాని మానన జరిగేది, కాలం పెట్టే కామావో ఫుల్ స్టాపో దానికే తెలియాలి. ఆ రోజు వచ్చేంతవరకూ నీవు ఆటలో ఉన్నట్లే. ఆటాడాల్సిందే. వయసు మనసు ఇవేమీ అడ్డంకులు కావు, కేవలం అవి కుంటి సాకులు మాత్రమే. అలాగని సమస్యలు ఉన్నాయని బెదిరిపోయి ఆత్మహత్య చేసుకుంటే మాత్రం మిడిల్ డ్రాప్ అయినట్లే. గివ్ అప్ ఇచ్చినట్లే. లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ అంటారు, ఆ బ్యూటీ నీవు బతకడంలోనే ఉంది. దేనిని అయినా ఎదుర్కోవడంలోనే ఉంది. పిరికిపందలా ఆత్మహత్య చేసుకోవడంలో లేదు, ఇది గుర్తు పెట్టుకుని ముందుకు సాగాలి. అయినా బ్లాంక్ చెక్ మీద సంతకం పెట్టి ఈ భూమి మీద అడుగు పెట్టిన నీవు రిస్క్ వద్దు అంటే జరిగే పనేనా. అది అసలు కుదిరే పనేనా. అందువల్ల తెగించి ముందుకు అడుగు వేయ్. వేసవి వడగాడ్పులు అయినా శిశిరంలో వణికించే చలిలో అయినా భీకరమైన వర్షంలో అయినా నీ అడుగు తడబడకుండా ముందుకు సాగిపోవాల్సిందే. తల వంచక దారి వెతుక్కోవాల్సిందే.